**ప్రచురణార్థమైన**

**భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము**

**క్రిమినల్ అప్పీల్ పరిధి**

**2023 నాటి క్రిమినల్ అప్పీల్ నెం.634**

**(ఎస్ఎల్ పి (క్రిమినల్) 2022 నాటి నెం. 2454 నుండి ఉత్పన్నమైనది)**

రాయ్డెన్ హెరాల్డ్ బుథెల్లో మరియు ఇతరులు .... అప్పీలుదారు (లు)

వర్సెస్

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం మరియు ఇతరులు ....ప్రతివాది (లు)

**2023 నాటి క్రిమినల్ అప్పీల్ నెం.635 @ఎస్ ఎల్ పి (క్రిమినల్) 2022 నాటి No.7306 తో**

**తీర్పు**

**ఎ. ఎస్. బోపన్న, న్యాయమూర్తి**

1. అనుమతి మంజూరు చేయబడింది.

2. ఈ అప్పీళ్లలో అప్పీలుదారులు, అలాగే ప్రతివాదులు కూడా ఒక్కరే , మరియు విషయం ఒకే అంశానికి సంబంధించినవి. అందువల్ల , వాటిని కలిపి ఉమ్మడి తీర్పు ద్వారా పరిష్కరించబడ్డాయి. 2020 నాటి క్రిమినల్ రిట్ పిటిషన్ నెం. 686 లో జారీ చేసిన 10.01.2022 నాటి ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ 2022 సంవత్సరం ఎస్.ఎల్.పి. క్రిమినల్ నెం.2454 నుండి ఉత్పన్నమయ్యే అప్పీలు

దాఖలు చేయబడింది. ఎస్.ఎల్.పి. క్రిమినల్ నెం.7306/2022 నాటి ఒక అప్పీలులో , క్రిమినల్ రివిజన్ నెం.468 లో జారీ చేసిన 15.09.2021 నాటి ఉత్తర్వులను వ్యతిరేకించారు. ఈ ఉత్తర్వులను బిలాస్ పూర్ లోని ఛత్తీస్ ఘడ్ హైకోర్టు జారీ చేసింది.

**3.** ఆర్టికల్ 226 క్రింద దాఖలైన రిట్ పిటిషన్ లో 10.01.2022 నాటి ఉత్తర్వు జారీ చేయబడింది. ఇందులో, (i) రాయపూర్ లోని ఆజాద్ చౌక్ పోలీస్ స్టేషన్లో నమోదు చేయబడిన ఎఫ్ఐఆర్ నెం.232/2020, (ii) రాయపూర్ లోని కొత్వాలి పోలీస్ స్టేషన్లో నమోదు చేయబడిన ఎఫ్ఐఆర్ 255/2020, (iii) రాయపూర్ లోని పోలీసు సూపరింటెండెంట్ ముందు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు నెం. 3334104012000003 తేదీ 27.10.2020, మరియు (iv) ఒడిశాలోని అంగుల్ లోని తాల్చేర్ పోలీస్ స్టేషన్ ముందు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు నెం. 2448804907000014 తేదీ 06.11.2020కు సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సంక్షిప్తంగా, సిబిఐ) ద్వారా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు కోసం ఆదేశించాలని కోరుతూ ఆర్టికల్ 226 కింద పిటిషన్ లో అభ్యర్థించారు. ప్రతివాది-1 ఆజాద్ చౌక్ పోలీసులు, రాయపూర్ మరియు కొత్వాలి పోలీసులు రాయపూర్ వారి ప్రత్యేక కేసు నెం.87/2020 మరియు ప్రత్యేక కేసు నెం.98/2020 లో ఛార్జ్ షీట్ ను రద్దు చేయాలని కూడా అప్పీలుదారు అభ్యర్థించారు. ప్రధమ సమాచార నివేదికలు నెం. 232/2020 మరియు 255/2020 కు తదుపరి రాయపూర్ లోని ఎన్.డి.పి.ఎస్ చట్టము కింద ప్రత్యేక న్యాయమూర్తి ముందు దాఖలు చేసిన , పెండింగ్లో ఉన్న కేసులో ఇంకనూ కోరిన ఆదేశం ఏమిటంటే, సిబిఐ విచారణ యొక్క క్రమానుగత పురోగతి నివేదికను కోర్టుకు సమర్పించాలని మరియు దానిని పర్యవేక్షించుటకు అభ్యర్థించబడింది.

**4.** రాయపూర్ లోని ఎన్ డి పి ఎస్ చట్టం క్రింద ప్రత్యేక న్యాయ మూర్తి ముందు స్పెషల్ కేసు నెం. 98/2020 లో దాఖలు చేసిన దరఖాస్తు నందు తేదీ.14.07.2021 నాడు ఇచ్చిన ఉత్తర్వుల చట్ట బద్ధత ఖచ్చితత్వం సవాలు చేస్తూ కిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 (సంక్షిప్తంగా సిఆర్పిసి)లోని సెక్షన్

227 క్రింద ఇందలి అప్పీలుదారు హై కోర్టులో దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్ లో 15.09.2021 నాటి ఉత్తర్వులను అనుసంధానించిన అప్పీలులో సవాలు చేశారు. ఆ అప్పీలును తొలగించగా (డిస్మిస్) ఎన్ డి పి ఎస్ చట్టములోని సెక్షన్ 22(బి) , 22(సి) ; 25 మరియు 27లతో కలిపి చదివిన సెక్షన్ 29 క్రింద అప్పీలుదారుపై అభియోగాలు నమోదు చేశారు , వీటిలో హై కోర్టు జోక్యం చేసుకోలేదు.

**5.** పైన పేర్కొన్న అప్పీళ్లకు దారితీసే సంక్షిప్త వాస్తవాలు ఏమిటంటే:-

అప్పీలుదారు నెంబరు 1 మాదకద్రవ్యాలు, మత్తు కలిగించే పదార్థం అమ్మకానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి, ఈ కారణంగా ప్రతివాది నెంబరు 1 కింద ఉండే విచారణ సంస్థ ప్రథమ సమాచార నివేదికలు No.232/2020 మరియు 255/2020 నమోదు చేసి, పైన పేర్కొన్న విధంగా ఈ విషయంలో ముందుకు సాగుతోంది. అప్పీలుదారు నెంబరు 1 నిర్దోషిని అని చెప్పుకోగా, అతని తండ్రి అయిన అప్పీలుదారు నెంబరు 2, నెంబరు 1 ప్రతివాది కింద విచారణ సంస్థ చేసిన ఇటువంటి చట్టవిరుద్ధమైన చర్యతో ఆందోళన చెంది 27.10.2020 మరియు 06.11.2020 నాటి ఆన్ లైన్ లో ఫిర్యాదులను దాఖలు చేసి, ఆ విషయంలో చర్య తీసుకోవాలని కోరాడు.

**6.** తాము ముంబై నివాసితులమని మరియు అప్పీలుదారు నంబర్ 1 అర్హత కలిగిన ఆటోమొబైల్ ఇంజనీర్, అతను ఆదాయపు పన్ను చెల్లింపుదారుడు అని అప్పీలుదారులు పేర్కొన్నారు. అప్పీలుదారు నెం. 2 గత 36 సంవత్సరాలుగా M/s బుథెల్లో ట్రావెల్స్, R/3, మాథుర్ ఎస్టేట్, ప్రీమియర్ రోడ్, కుర్లా (W), ముంబై. పేరు మరియు శైలిలో లాజిస్టిక్స్, రవాణా, వాహనాలను అద్దెకు ఇవ్వడం మొదలైన వ్యాపారాన్ని నిర్వహిస్తున్న వ్యాపారవేత్త, అప్పీలుదారు నెం. 1 తన తండ్రి వ్యాపారాన్ని కూడా చూసుకుంటున్నాడు మరియు ఖనిజాల రవాణాకు సంబంధించిన ఒప్పందాలకు సంబంధించి ఒడిశా రాష్ట్రంతో పాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని కూడా సందర్శిస్తున్నాడు. తదనుగుణంగా , అప్పీలుదారు నెం. 1 ఒడిశాకు వెళ్లి గది నెం.220 హోటల్ గ్రీన్ పార్క్, తాల్చేర్, జిల్లా అంగుల్, ఒడిశాలో 15.10.2020

నుండి 20.10.2020 వరకు గది తీసుకున్నారు. తేదీ 20.10.2020 కి 13.00 గంటల సమయంలో, నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ఒక విరిగిన ముందు బంపర్ కలిగిన తెల్లని ఇన్నోవా కారులో ఆ హోటల్ ను సందర్శించి తమను తాము పోలీసు అధికారులుగా చెప్పుకున్నారు. వారు రిసెప్షనిస్టుగా పనిచేస్తున్న శ్రీ విజయను సంప్రదించి, తదనుగుణంగా గది No.220 లో అప్పీలుదారు నంబర్ 1ని కలిశారు.ఆ తర్వాత అప్పీలుదారు నెంబరు 1ని అపహరించి కారులో రాయపూర్ కు తీసుకెళ్లారు.

**7.** సంబల్పూర్ మరియు సోనిపట్ మధ్య ఉన్న దాబాలో రాత్రి భోజనం చేస్తున్నప్పుడు, వారి చర్చ నుండి తనను తీసుకువచ్చిన వారు ప్రమోద్ బెహ్రా, సుల్తాన్, సంతోష్ మరియు అలీగా నలుగురు వ్యక్తుల పేర్లను విన్నట్లు మొదటి అప్పీలుదారు చెప్పాడు. మొబైల్ ఫోను అప్పీలుదారు నంబర్ 1 వద్ద ఉందని, అతను తన సెల్ నంబర్ 8249518758 నుండి కాల్స్ చేశానని కూడా అతను వాదించాడు. తేదీ 21.10.2020 మధ్యాహ్నం సుమారు 12.30 గంటలకు, రాయపూర్ చేరుకున్న తరువాత ఉదయం నలుగురు వ్యక్తులు అప్పీలుదారు నెం.1ను ప్రతివాది నంబర్ 5 వద్దకు తీసుకెళ్లారు, అక్కడ అతన్ని కొంతకాలం నిర్బంధించారు మరియు అతని సెల్ ఫోన్ మరియు లాప్ టాప్ కూడా తీసుకున్నారు. అప్పీలుదారు నెంబరు 1ని అటువంటి చర్యకు గల కారణాలను వెల్లడించకుండా రాత్రంతా లాకప్ లో ఉంచారని మరియు 21.10.2020 నాడు సుమారు 19:15 గంటల సమయంలో, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పియేష్ మాథ్యూ జాన్ ఎన్. డి. పి. ఎస్ చట్టము సెక్షన్ 22 (బి) కింద నేరారోపణ చేస్తూ No.232/2020 తో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తరువాత పైన పేర్కొన్న నమోదైన మునుపటి ఎఫ్ఐఆర్ నెం.255/2020 లో కూడా అతని పేరు చేర్చబడింది.

**8.** ఆ నేపథ్యంలో, అప్పీలుదారుల తరపున దాఖలు చేసిన ఫిర్యాదు, వారి వాదన ఏమిటంటే, అప్పీలుదారు నెంబరు 1 అర్హత కలిగిన పౌరుడు, తన వ్యాపారానికి సంబంధించి ప్రయాణిస్తున్న వ్యక్తి అయినప్పటికీ చట్టవిరుద్ధంగా అపహరించి, నిర్బంధించి, అతనిపై ఎన్.డి.పి.ఎస్ కింద కేసు పెట్టారని,

దీని కారణంగా అతని తండ్రి అప్పీలుదారు నెంబరు 2 ఆన్ లైన్ ఫిర్యాదులు దాఖలు చేశారు. ఆ దృష్టితోనే, అప్పీలుదారులు అభ్యర్ధించిన మరియు పైన పేర్కొన్న విధంగా ఆదేశాలను కోరుతున్నారు.

**9.** ప్రతివాదులు తమ అభ్యంతర వివరణను దాఖలు చేసి, ఆరోపణలు తిరస్కరించారు మరియు అప్పీలుదారుని ప్రమేయానికి సంబంధించి కూడా వాదించి, అందు కోసం అతన్ని అరెస్టు చేసి, చట్టమునకు అనుగుణంగా చర్యలు కొనసాగించామన్నారు.

**10.** ఆ నేపథ్యంలో, అప్పీలుదారుల తరపున సీనియర్ న్యాయవాదులు శ్రీ శ్యామ్ దివాన్ మరియు శ్రీ గోపాల్ శంకరనారాయణన్, మరియు డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ, చత్తీస్ గఢ్ రాష్ట్రం తరపున సీనియర్ న్యాయవాది మరియు ఒడిశా రాష్ట్రానికి చెందిన న్యాయవాదులను విన్నాము మరియు అప్పీల్ పత్రాలను కూడా పరిశీలించారు.

**11.** అభియోగ పత్రము మరియు తదుపరి చర్యలు రద్దు చేయాలని ప్రధమంగా హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లో అభ్యర్ధించినట్లుగా ముందుగా గమనించాల్సిన అవసరం ఉంది. ట్రయల్ కోర్టు అభియోగములను రూపొందించిందని మరియు అప్పీలుదారు నెం. 1 ను విడుదల చేయడాన్ని తిరస్కరిస్తూ వివరణాత్మక ఆదేశాలు కూడా జారీ చేసిందన్నది పరిగణనలోకి తీసుకుంటే, ప్రస్తుతం, కోరిన ఉపశమనాలు తప్పనిసరిగా పరిమితమైనవి ఈ అంశంపై దర్యాప్తు నిర్వహించడానికి కేంద్ర తర్యాప్తు సంస్థ (సిబిఐకి) ని ఆదేశించడానికి సంబంధించినది.

**12.** ఆ విషయంలో, గమనించి వాదన ఏమిటంటే, తేదీ 21.10.2020న ఎఫ్ఐఆర్ నెం.232/2020 నమోదు చేయబడింది. సుమారు 19.15 గంటల క్రితం అప్పీలుదారు నెంబరు 1ని ఆజాద్ చౌక్ పోలీసులు అరెస్టు చేశారు, అప్పీలుదారు నెంబరు 1 రాయపూర్ లోని ఆజాద్ చౌక్ లోని సులభ్ కాంప్లెక్స్ పోలీస్ స్టేషన్ ముందు ఆశ్రమ్ తిరాహా సమీపంలో నిషేధిత వస్తువులను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు అతని నుండి 9.240 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వాస్తవానికి ఛత్తీస్ ఘడ్ పోలీసులు ప్రమోద్ బెహ్రా, సుల్తాన్, సంతోష్ మరియు అలీ అనే పేరు గల

పోలీసు సిబ్బంది ఒడిశాలోని హోటల్ నుండి అప్పీలుదారు నంబర్ 1 ను 20.10.2020 లోనే అపహరించి తీసుకెళ్లినప్పుడు, రాయపూర్ లో జరిగినట్లుగా అప్పీలుదారుపై ఇటువంటి నేరం ఆరోపించలేమని అప్పీలుదారులు వాదించారు.అందువల్ల, అతను నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు చేసినప్పుడు అతను వారి అక్రమ నిర్బంధంలో ఉన్నాడు. కంటికి కనిపించే దానికంటే ఎక్కువ ఏదో ఉందని చెప్పగల పరిస్థితులు సూచించబడ్డాయి. వివిధ రాష్ట్రాల్లో తన చట్టబద్ధమైన వ్యాపార కార్య కలాపములు నిర్వహిస్తున్న ఒక పౌరుడిని ఇరికించి (ఫ్రేమ్ చేసి), వ్యక్తిగత స్వేచ్ఛను హరించే కేసు పెట్టారని, ఇది సవివరమైన దర్యాప్తుకు పూచీ ఇస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1 గంటలకు హోటల్ గ్రీన్ పార్కులో జరిగిన పరిస్థితి ఛత్తీస్ ఘడ్ పోలీసుల తరపున వ్యవహరించు నలుగురు వ్యక్తులు అతన్ని హోటల్ నుండి తీసుకెళ్లారని సూచిస్తుందని వాదించారు. ఎఫ్ఐఆర్ నెం.255/2020 ఇంతకుముందు నమోదు చేయబడిన కేసు అయినప్పటికీ, ఆ తరువాత ఇందులో అతని పేరు కూడా చేర్చబడింది.

**13.** మొదటి ప్రతివాది రాష్ట్రము కొరకు సీనియర్ న్యాయవాది ఆరోపణలు సమర్ధనీయమైనవి కాదని వాదించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తరువాత, దర్యాప్తు నిర్వహించి, అభియోగ పత్రము దాఖలు చేశామన్నారు. అప్పీలుదారులు కోరిన వాదనలు, అభియోగములు రూపొందించబడిన మరియు విచారణ కొనసాగుతున్న ట్రయల్ కోర్టు ముందు విచారణలో, స్వీయ రక్షణ కొరకు అందుబాటులో ఉన్నాయి. అతన్ని అపహరించి హోటల్ నుండి తీసుకెళ్లారనే ఆరోపణకు సంబంధించి, దానిని ఖండిస్తూ, మునుపటి ఎఫ్. ఐ. ఆర్. కు సంబంధించి పోలీసులు ఒడిశాకు వెళ్లినప్పటికీ, వారు దొరకబట్టలేకపోయారని, తరువాత అతను అరెస్టు చేయబడినప్పుడు రాయపూర్ లోని చట్టవిరుద్ధ కార్య కలాపము పాల్పడినట్లు కనుగొనబడింది మరియు విచారణలు ప్రారంభించబడ్డాయి. సిబిఐ దర్యాప్తు కోసం చేసిన వాదన ఆధారం లేనిదని, ఈ న్యాయస్థానము చక్కగా నిర్దేశించిన మార్గదర్శకాలు, చట్టాన్ని అమలు చేసే అధికారులుపై నిందితుడు ఆరోపణలు చేసిన ప్రతి కేసులో దర్యాప్తును సిబిఐకి పంపడానికి అనుమతించవని వాదించారు.

**14.** వ్యతిరేక వాదనలను గమనించిన తరువాత, పార్టీలు దాఖలు చేసిన అభ్యర్థనలు గమనించినప్పుడు హైకోర్టు జారీ చేసిన ఆక్షేపిత ఉత్తర్వులను కూడా మేము పరిశీలించాము.వాస్తవానికి, హైకోర్టు తన పరిశీలన కోసం రెండు అంశాలను రూపొందించి, పాయింట్ నంబర్ 2కి సమాధానం ఇస్తూ కోరిన విధంగా కేసును సిబిఐకి బదిలీ చేయడానికి సంబంధించిన అంశం, పరిగణనలోకి తీసుకుంది. వాస్తవాలను ధృవీకరించే ముందు ఈ న్యాయస్థానం నిర్దేశించిన మార్గదర్శకాలను వివరంగా ప్రస్తావించారు, ఆ తరువాత కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) దర్యాప్తును సూచించాలన్న అభ్యర్థనను తిరస్కరించారు. ఆ నేపథ్యంలో, గమనించినట్లుగా, అప్పీలుదారు నెంబరు 1ని చట్టవిరుద్ధంగా నిర్బంధించి, ఆ తర్వాత ఆయన పూర్తిగా నిర్దోషి అయినప్పటికీ, తీవ్రమైన నేరానికి పాల్పడినట్లు అభియోగాలు మోపబడ్డాయనే ఆరోపణపై సిబిఐ దర్యాప్తు కోరుతూ కేసు వేయాలని కోరింది. ఈ విషయంలో, అప్పీలుదారు నెంబరు 1 తనతో 9.240 గ్రాముల కొకైన్ కలిగి ఉన్నాడని మరియు అతను దానిని రాయపూర్ లోని సులభ్ కాంప్లెక్స్ ముందు ఉన్న ఆశ్రమం తిహారా సమీపంలో 21.10.2020 లో విక్రయించడానికి ప్రయత్నించాడని చేసిన ఆరోపణ తప్పుడు కేసు అని వాదించబడింది. ప్రతివాది నెం.1 ఛత్తీస్ ఘడ్ రాష్ట్రనికి చెందిన పోలీసు సిబ్బంది అతన్ని ముందటి రోజే అంటే 20.10.2020న అతను వేరే రాష్ట్రంలో బస చేసిన హోటల్ నుండి చట్టవిరుద్ధంగా అపహరించారని ఈ విషయంలో ఈ అంశాన్ని స్థిరపరుచుటకు వాదించబడింది.అప్పీలుదారుల అభిప్రాయం ప్రకారం, ఇది చట్టవిరుద్ధమైన మరియు దురుద్దేశ్యంతో అప్పీలుదారు నెం.1 పై మోపిన కేసు మరియు ఈ విషయంలో సిబిఐ సవివరణమైన దర్యాప్తు అవసరం.

**15.** ప్రతివాదులు తీసుకుంటున్న విరుద్ధమైన వైఖరికి సంబంధించి తన వాదనను బలపరిచేందుకు అప్పీలుదారుల తరపు సీనియర్ న్యాయవాది ఈ కోర్టు ముందు దాఖలు చేసిన ప్రమాణ పత్రముపై ఆధారపడ్డారు. దీనికి సంబంధించి, ఈ న్యాయస్థానంలో ప్రతివాదులు నెం. 1-5 దాఖలు చేసిన ప్రమాణ పత్రము 6వ ప్రతివాది ఒడిస్సా రాష్ట్రము దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్, అలాగే ప్రతివాది

నెం. 6 దాఖలు చేసిన అఫిడవిట్ కు సమాధానంగా ప్రతివాదులు నెం. 1 –5 తరపున దాఖలు చేసిన అదనపు ప్రమాణ పత్రాలపై కూడా ఆధారపడ్డారు. అఫిడవిట్లలో నిర్దిష్ట వాదనలు మా ముందు ఉంచబడినవి మరియు మాచే గమనించబడినవి అయినప్పటికి అందులో చేసిన ప్రతి ప్రకటనను సూచించి, వారిలాగే విశ్లేషించాలని అప్పీలుదారు యొక్క సీనియర్ న్యాయవాది హైలైట్ చేయడానికి ప్రయత్నించిన విధానాన్ని మేము ప్రతిపాదించము, ఇది అతని ప్రకారం ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర వైఖరికి విరుద్ధంగా ఉంది. ఇక్కడ పరిశీలన ఈ పిటిషన్ యొక్క పరిమిత పరిధి కాబట్టి మరియు ఇది పెండింగ్ లో ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్ లో పార్టీల హక్కులను భంగము చేయకూడదు కాబట్టి మేము ఈ విధంగా స్వీకరించాము .వాస్తవాలపై ఇటువంటి తీవ్రమైన వివాదం, ఏ సందర్భంలోనైనా, సాక్ష్యము ఆధారంగా పరిష్కరించబడాలి, ప్రమాణ పత్రాల ఆధారంగా కాదు.

**16.** ఏదేమైనా, మేము గమనించదలిచిన పరిమిత అంశం ఏమిటంటే, 6వ ప్రతివాది ఒడిశా రాష్ట్రం కు దాఖలు చేసిన అఫిడవిట్ తప్పనిసరిగా ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని తాల్చేర్ పోలీస్ స్టేషన్లో అప్పీలుదారుల తరపున వచ్చిన ఫిర్యాదుకు అనుగుణంగా దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ No.0027 తేదీ 22.01.2021 కు సంబంధించి వారు చేసిన పరిశీలన విధానాన్ని వివరించడానికి, ఈ అఫిడవిట్ ఆన్లైన్ ఫిర్యాదుకు సంబంధించి చేసిన దర్యాప్తును కూడా సూచిస్తుంది. ఈ అఫిడవిట్ సమయంలో, వారు గ్రీన్ పార్క్ హోటల్ను సందర్శించి, తమను తాము ఛత్తీస్గఢ్ పోలీసులు అని పరిచయం చేసుకుని హోటల్ కు వచ్చిన నలుగురు వ్యక్తుల వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు మరియు అప్పీలుదారు నెంబరు 1 గది సంఖ్య గురించి అడిగిన దర్యాప్తు ప్రక్రియ గురించి ప్రస్తావించబడింది. అప్పీలుదారు నంబర్ 1 స్వయంగా ఎటువంటి సమస్య లేదని పేర్కొన్నారని, బిల్లు చెల్లించిన తర్వాత చెక్ అవుట్ చేసినట్లు హోటల్ సిబ్బంది చెప్పినారు. పైన పేర్కొన్న అఫిడవిట్ కు సమాధానంగా, ప్రతివాది సంఖ్య 1 నుండి 5 వరకు, పైన పేర్కొన్న అఫిడవిట్ ప్రకారం, ఒకటవ అప్పీలుదారు స్వయంగా అంతా సవ్యంగా ఉందన్నారని, అప్పీలుదారులు పేర్కొన్న పోలీసు అధికారులు కూడా వేరే విభాగానికి చెందినవారని వాదించారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రము తరపున సీనియర్ న్యాయవాది వాస్తవానికి ప్రతివాది నంబర్ 1

నుండి 5 తరపున కౌంటర్ అఫిడవిట్ ను ప్రస్తావించి, ఛత్తీస్ ఘడ్ పోలీసు అధికారులు ఒడిశాకు వెళ్లడాన్ని కాదనలేదని స్పష్టం చేశారు, ఎంతగా అంటే, వారి సమర్ధ పోలీసు అధికారుల బృందం అప్పీలుదారుని కోసం మరియు అతని ఆచూకీ వెతకడానికి ఒడిశాకు వెళ్లినట్లు వెల్లడించినప్పటికీ అది ప్రయోజనం లేకుండా పోయింది మరియు వారు ఉత్తి చేతులతో తిరిగి వచ్చారు అని స్పష్టం చేశారు . అందువల్ల అప్పీలుదారు నెం. 1 అలవాటుగల నేరస్థుడని ఎఫ్ఐఆర్ No.255/2020 కు సంబంధించి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని ప్రతివాదులు తరపున వాదించారు.సమాచారం ప్రకారం, ఒడిశాలో అతన్ని పట్టుకునే ప్రయత్నము జరిగినప్పటికీ, అది జరగలేదు. కానీ మరుసటి రోజు రాయపూర్ లోనే అక్రమ కార్య కలాపము పాల్పడుతున్నప్పుడు పట్టుబడ్డాడు.అందువల్ల అప్పీలుదారులు పేర్కొన్న విధంగా గ్రీన్ పార్క్ హోటల్లో జరిగిన సంఘటన వివాదాస్పదంగా ఉంది.ఈ తీవ్రమైన వివాదాస్పద వాస్తవాలు సిబిఐ దర్యాప్తు కోరుతూ చేసిన అభ్యర్థనను సమర్థిస్తున్నాయా అనే విషయముకు ఇక్కడ సమాధానం ఇవ్వాలి.

**17.** ఈ విషయం యొక్క ఈ అంశాన్ని గమనించిన తరువాత, పశ్చిమ బెంగాల్ రాష్ట్రము మరియు ఇతరులు వర్సెస్ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కమిటీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రము మరియు ఇతరులు (2010) 3 ఎస్. సి. సి. 571 లో నిర్ణయాన్ని సూచించ తగినదిగా ఉంది , దానిలో క్రింద పేర్కొన్న విధంగా ఉంది.

> *"70. కేసుతో విడిపోయే ముందు, రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 32,226 ద్వారా విస్తృత అధికారాలు ఉన్నప్పటికీ, ఏదైనా ఉత్తర్వును జారీ చేసేటప్పుడు , ఈ రాజ్యాంగ అధికారాలను వినియోగించడంపై కోర్టులు కొన్ని స్వయం విధిత పరిమితులను మదిలో ఉంచుకోవాల్సిన ఉందన్నది, నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము. ఈ ఆర్టికల్స్ క్రింద ఉన్న అధికారం యొక్క సంపూర్ణత దాని ఆచరణలో చాలా జాగ్రత్త కోరుతుంది. ఒక కేసులో దర్యాప్తు నిర్వహించాలని సిబిఐకి ఆదేశాలు జారీ చేసే*

*విషయముకు సంబంధించినంతవరకు, అటువంటి అధికారాన్ని ఉపయోగించాలా వద్దా అని నిర్ణయించడానికి ఎటువంటి కఠినమైన మార్గదర్శకాలను నిర్దేశించలేనప్పటికీ, అటువంటి ఉత్తర్వును సాధారణ విషయంగా లేదా ఒక పక్షం స్థానిక పోలీసులపై కొన్ని ఆరోపణలు చేసినందువల్ల జారీ చేయకూడదని పదేపదే పునరుద్ఘాటించబడింది. విశ్వసనీయతను కలిగించడానికి మరియు దర్యాప్తులలో నమ్మకాన్ని పెంపొందించుట అవసరమైనప్పుడు లేదా సంఘటన జాతీయ మరియు అంతర్జాతీయ పరిణామాలను కలిగి ఉన్నట్లయితే లేదా పూర్తి న్యాయం చేయడానికి మరియు ప్రాథమిక హక్కులను అమలు కోసం అటువంటి ఉత్తర్వు అవసరమైనప్పుడు ఈ అసాధారణ అధికారాన్ని మితంగా, జాగ్రత్తగా మరియు అసాధారణమైన పరిస్థితులలో ఉపయోగించాలి. లేకపోతే సిబిఐ పెద్ద సంఖ్యలో కేసులతో నిండి ఉంటుంది మరియు పరిమిత వనరులతో, తీవ్రమైన కేసులను కూడా సరిగ్గా దర్యాప్తు చేయడం కష్టం కావచ్చు మరియు ఈ ప్రక్రియలో అసంతృప్తికరమైన పరిశోధనలతో దాని విశ్వసనీయత మరియు ఉద్దేశ్యాన్ని కోల్పోవచ్చు."*

అలాగే మిథిలేష్ కుమార్ సింగ్ వర్సెస్ రాజస్థాన్ రాష్ట్రం & ఇతరులు (2015) 9 ఎస్. సి. సి 795 లో ఈ క్రింద విధంగా ఇవ్వబడిందిః-

*"12. అయినప్పటికీ అధికార లభ్యత మరియు దాని అమలు రెండు విభిన్న విషయాలు. ఈ న్యాయస్థానం కేవలం అడగగానే దర్యాప్తును బదిలీ చేయమని ఆదేశించదు లేదా బదిలీ అనేది అటువంటి దర్యాప్తులో ఆసక్తి ఉన్న పక్షం అహాన్ని సంతృప్తి పరచడానికి లేదా వారి ప్రతిష్టను సమర్థించడానికి మాత్రమే నిర్దేశించబడదు. బదిలీకి ఆదేశించాలా వద్దా అనే నిర్ణయం, ఇచ్చిన కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులు అటువంటి ఉత్తర్వును డిమాండ్ చేస్తాయా లేదా అనే కోర్టు సంతృప్తిపై ఆధారపడి ఉంటుంది.అన్ని*

కేసులకు సార్వత్రిక అనువర్తనం కోసం కఠినమైన మరియు దృఢమైన నియమం ఏదీ సూచించబడలేదు లేదా సూచించే వీలులేదు . ప్రతి కేసు స్పష్టంగా దాని స్వంత వాస్తవాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, బదిలీ ఆదేశాలివ్వడానికి కోర్టు తన అధికార పరిధిని ఉపయోగిస్తున్నప్పుడు, దర్యాప్తును ఒక పక్షం కోరిన ముగింపుకు తీసుకెళ్లడానికి ప్రయత్నించినందున బదిలీలు ఆదేశించబడవు అనే సున్నితమైన సూత్రానికి అనుగుణంగా ఉంటుంది . పేలవమైన లేదా పక్షపాత దర్యాప్తు కారణంగా న్యాయం బాధితురాలిగా మారుతుందనే సహేతుకమైన సందేహం ఉన్నప్పుడు మాత్రమే కోర్టు జోక్యం చేసుకుని తన అసాధారణ అధికారాలను ఉపయోగించవచ్చు. నేర బాధితుల లేదా వారి దగ్గరి బంధువుల సున్నితత్వం అటువంటి పరిస్థితులలో పూర్తిగా అసంబద్ధం కాదు. కేవలం దర్యాప్తును బయటి ఏజెన్సీకి బదిలీ చేయడం అంటే బదిలీ ఏజెన్సీ తప్పనిసరిగా, నేరానికి పాల్పడడంలో ఎవరినైనా కొంత తక్కువ తప్పుగా ఇరికిస్తుందని అర్థం కాదు. ప్రత్యేకించి రాష్ట్ర పోలీసులు కొంత ప్రాముఖ్యత కలిగిన విషయాలను దర్యాప్తు చేసినప్పుడు సాధారణంగా ఉండే ప్రభావాలు, ఒత్తిళ్లు మరియు లాగటం నుండి స్వతంత్రంగా ఉన్నట్లు భావించే బయటి ఏజెన్సీకి బదిలీ చేయమని ఆదేశించినప్పుడు ఇది ఉంటుంది. అటువంటి సందర్భాలలో బయటి ఏజెన్సీకి బదిలీ కోరుకునే పక్షం యొక్క విశ్వాసం నుండి ఆ ఏజెన్సీ యొక్క స్వతంత్రత లేదా ఇలాంటి ఇతర పరిగణనల మీద ఆధారపడి ఉంటుంది. బదిలీ కోసం చేసిన అభ్యర్థన వెనుక ఏదైనా కపటమును కోర్టు చూడకపోతే, దానిని సత్యం కనుగొనబడడానికి చేసిన ప్రయత్నముగా మాత్రమే చూడాలి. ఏ ఇతర పరిగణనల కంటే బదిలీదారు యొక్క స్వతంత్రతను పరిగణించడమే బదిలీకి గీటురాయి. నిజాన్ని బయట పెట్టడమే దర్యాప్తు యొక్క అంతిమ లక్ష్యం మరియు ఒక ఏజెన్సీ కంటే ఎవరు బాగా చేయగలరు.

13. ఈ న్యాయస్థానం, అనేక విభిన్న పరిస్థితులలో, బదిలీ అధికారాన్ని ఉపయోగించిందని మాకు మేము గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందర్ సింగ్ వర్సెస్ పంజాబ్ రాష్ట్రం కేసులో రాష్ట్ర పోలీసు సీనియర్ అధికారులు దర్యాప్తు పర్యవేక్షిస్తున్నప్పటికీ ఈ కోర్టు దర్యాప్తును సిబిఐకి బదిలీ చేసింది. అలాగే ఆర్. ఎస్. సోధి వర్సెస్ స్టేట్ ఆఫ్ యు. పి. లో కూడా ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి పర్యవేక్షణలో రాష్ట్ర పోలీసులు అవసరమైన పని చేస్తున్నప్పుడు కూడా దర్యాప్తు బదిలీ చేయబడింది మరియు ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ఏకసభ్య విచారణ సంఘాన్ని నియమించింది. అనేక మంది వ్యక్తుల హత్యకు దారితీసిన ఎన్కౌంటర్లో పాల్గొన్న పోలీసు బలగాలపై ఆరోపణలు చాలా తీవ్రమైనవి కాబట్టి పోలీసులు ఎంత నమ్మకంగా దర్యాప్తు చేసినా, దాంట్లో విశ్వసనీయత లోపిస్తుందని ఈ కోర్టు అభిప్రాయపడింది. సిబిఐకి బదిలీ చేయడం, "ఒక స్వతంత్ర ఏజెన్సీ ఈ విషయాన్ని పరిశీలిస్తోందని మృతుడి బంధువులతో సహా సంబంధిత వారందరికీ మరోసారి భరోసా ఇస్తుంది" అని ఈ కోర్టు అభిప్రాయపడింది.

14. డిఐజి మరియు అతని అధికారుల బృందం నిర్వహించిన దర్యాప్తును హైకోర్టు ప్రశంసించినప్పటికీ, లైంగిక కుంభకోణానికి సంబంధించి రాష్ట్ర పోలీసుల నుండి దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయాలన్న ఉత్తర్వును ఈ కోర్టు సమర్థించిన పంజాబ్ రాష్ట్రం వర్సెస్ సిబిఐ కేసులో ఈ కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని కూడా ప్రస్తావించవచ్చు. సుబ్రతా ఛత్తోరాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో అత్యున్నత అధికార హోదాలలో ఉన్న కొందరు పలుకుబడి గల వ్యక్తులు మరియు ప్రభావం కలిగించే రాజకీయ అధికారం గల వారి ప్రమేయం ఉన్నందున ఈ కోర్టు పశ్చిమ బెంగాల్ మరియు ఒరిస్సా రాష్ట్రాల్లోని చిట్ ఫండ్ కుంభకోణాన్ని రాష్ట్ర పోలీసుల నుండి సిబిఐకి బదిలీ చేయాలని ఆదేశించింది.

*15. బదిలీలు వివిధ పరిస్థితులలో ఆదేశించబడ్డాయని చెప్పడానికి ఇది సరిపోతుంది, అయితే అలా చేస్తున్నప్పుడు, ఆరోపణలు స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, బదిలీకి సంబంధించిన ఆదేశం, సత్యాన్ని కనుగొనే ప్రక్రియను నమ్మదగినదిగా చేయడానికి అవసరమైనదా అని కోర్టు ఎల్లప్పుడూ పరీక్షించింది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయాలన్న అభ్యర్థనను ఈ కోర్టు అరుదుగా, ఎప్పుడైనా, ఆదిలోనే అనుమానంతో చూసింది కోర్టు జోక్యం అవసరమైన కేసులలో బాధితులకు లేదా వారి కుటుంబాలకు సహాయము ఇవ్వడానికి కోర్టు వైపు నుండి ఎటువంటి అయిష్టత లేదు.* కాకుంటే, బదిలీకి ఆదేశించే ముందు, రాష్ట్ర పోలీసుల దుర్వినియోగము లేదా నిర్లక్ష్యం చూపు గట్టి కేసును రూపొందించి బదిలీకోరు అవసరం దరఖాస్తుదారుకు ఉందా అన్నదే చూస్తుంది. ఇచ్చిన కేసులో అందుబాటులో ఉన్న అంశాలపై సంతృప్తి చెందిన తర్వాత అటువంటి న్యాయ ఫలితాన్ని ప్రోత్సహిస్తుందని కోర్టు భావిస్తే బదిలీని ఆదేశించవచ్చు."

**18.** తాత్కాలిక వాస్తవాలలో ఈ విషయాన్ని సిబిఐకి రిఫర్ చేయడానికి ఈ కోర్టు తన అసాధారణ అధికారాన్ని ఉపయోగించాలని వాదించడానికి వాస్తవానికి అప్పీలుదారుల కోసం సీనియర్ న్యాయవాది పేర్కొన్న నిర్ణయాలను ఉదహరించారు. ఆ విషయంలో, మరోవైపు హైకోర్టు ఈ అంశంపై వివిధ నిర్ణయాలను ప్రస్తావించిందని మరియు అర్నాబ్ రంజన్ గోస్వామి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2020) 14 SCC 12 కేసులో ఇటీవలి నిర్ణయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుందని గమనించడం అవసరం. ఇందులో మొత్తం అంశం తేటతెల్లంచేయబడింది మరియు దర్యాప్తును బదిలీ చేసే అధికారాన్ని అరుదుగా ఉపయోగించాలని ఈ కోర్టు అభిప్రాయపడింది. సంబంధిత భాగం క్రింది విధంగా ఉంది:-

“52. దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయాలనే వాదనను అంచనా వేసేటప్పుడు, పిటిషనర్ తరపున అభ్యర్థించిన రికార్డులోని వాదనలు మరియు సమర్పణలను నిర్ణయం తీసుకున్నప్పుడు కారణాలను మేము గణనలోకి తీసుకున్నాం. దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయడానికి మేము ఎటువంటి కారణాన్ని చూడలేకపోయము. ఈ విధంగా చెప్పడంలో ఈ న్యాయస్థానం పూర్వపు కేసులో స్థిరమైన తీరులో వ్యక్తపర్చిన పరీక్షలను వర్తింపజేశాము. అవి నెరవేరలేదు. విచారణలో ఉన్న వ్యక్తికి చట్టానికి అనుగుణంగా సరైన ప్రక్రియ సాగుతుందని సహేతుకమైన అభిప్రాయం ఉంటుంది . అభియోగాలు మోపబడిన వ్యక్తికి దర్యాప్తు సాగితున్న తీరు పట్ల అసంతృప్తి లేదా (ప్రస్తుత కేసులో ఉన్నట్లుగా) ఆధారాలు లేని ఆరోపణ లేదా దర్యాప్తు నిర్వహిస్తున్న పోలీసులకు వ్యతిరేకంగా ప్రయోజన వైరుధ్యం చట్టబద్ధమైన మార్గాన్ని పట్టాలు తప్పించకూడదు మరియు ఒక దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయుటకు ఈ కోర్టు అసాధారణ అధికారాన్ని సాయం కొరకూడదు . నేర న్యాయపాలన పవిత్రత పరిరక్షించబడుతుందని భావిస్తే అసాధారణమైన పరిస్థితులలో దర్యాప్తును బదిలీ చేయుటకు కోర్టులు తమ అసాధారణ అధికార పరిధిని వాడాలనుకుంటాయి. ఎటువంటి కఠినమైన మార్గదర్శకాలు నిర్దేశించబడనప్పటికీ, అటువంటి బదిలీ అనేది “అరుదు” గా మరియు "అసాధారణమైన పరిస్థితులలో" ఉపయోగించబడే " అసాధారణ అధికారం " అనే భావన, పరిపాటిగా బదిలీలు అబద్ధం చేయడం మాత్రమే కాకుండా సాధారణ శాసన ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని, దర్యాప్తును బదిలీ చేయడానికి అధికారాన్ని వినియోగించటానికి హామీ ఇచ్చే అసాధారణ పరిస్థితులను కూడా అర్థరహితంగా చేస్తాయనే ఆలోచనకు అనుగుణంగా ఉంటుంది.రికార్డులో ఉన్న విషయాలను బేరీజు వేసి , అలాగే పిటిషనర్ కోరిన వాదనలు మరియు సమర్పణలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, దర్యాప్తు బదిలీ

*కోసం ఈ కోర్టు పూర్వ కేసులలో పేర్కొన్న పరీక్షల పరిధిలోకి వచ్చే స్వభావం గల కేసు ఏదీ నిరూపించబడలేదని మేము గమనించాము."*

**19.** అందువల్ల కఠినమైన మార్గదర్శకం లేదా సూటిగా తెలిపే సూత్రం నిర్దేశించబడనప్పటికీ దర్యాప్తును బదిలీ చేసే అధికారం అసాధారణమైనది అని స్పష్టమవుతుంది వాస్తవాలు మరియు పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సిబిఐ లేదా నైపుణ్యం కలిగిన ఇతర ప్రత్యేక దర్యాప్తు సంస్థల జోక్యం మరియు దర్యాప్తు లేకుండా న్యాయమైన విచారణను పొందడానికి వేరే మార్గం లేదని కోర్టు నిర్ధారణకు వచ్చినప్పుడు దీనిని చాలా అరుదుగా మరియు అసాధారణమైన పరిస్థితిలో ఉపయోగించాలి.

**20.** ఆ నేపథ్యంలో, ప్రత్యర్థి వాదనలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, సిబిఐ దర్యాప్తు ద్వారా వెలికితీయాల్సిన అవసరం కలిగిన ప్రజా ప్రాముఖ్యత గల సమస్య ఉన్నట్టు మేము చూడలేదు . దీని ప్రాముఖ్యతను పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పోలీసులపై చేసిన ఆరోపణలు నుండి కూడా, ఇక్కడ అప్పీలుదారుల మనోభావాలపట్ల మేము సున్నితంగా ఉన్నప్పటికీ, చివరికి వాదన ఏమిటంటే, 21.10.2020 లో అతనిపై జరిగినట్లు ఆరోపించబడిన నేరం, అతను వేరే రాష్ట్రం నుండి అపహరించబడినాడని, అప్పటికే 20.10.2020 నాడే పోలీసుల అక్రమ నిర్బంధంలో ఉన్నందున అతను చేయలేదు. ఇది తప్పనిసరిగా నేర విచారణలో రక్షణగా ఉంటుంది. ఇప్పటికే గుర్తించినట్లుగా, అభియోగములు రూపొందించబడ్డాయి మరియు సాక్ష్యము సమర్పించబడుతున్నాయి.ప్రమోద్ బెహ్రా, సుల్తాన్, సంతోష్ మరియు అలీ అనే వ్యక్తులు ఒడిశాకు వెళ్లి అతన్ని చట్టవిరుద్ధంగా అపహరించారని వచ్చిన ఆరోపణకు సంబంధించి, అప్పీలుదారులు స్వయంగా అందించిన వివరాల నుండి, హైకోర్టు ఒక అనుషంగిక విచారణలో 17.03.2022 నాటి ఉత్తర్వు ద్వారా పేర్కొన్న ఉత్తర్వులో పేర్కొన్న ఐదుగురు అధికారులను పరీక్ష మరియు ఎదురు పరీక్ష కోసం సాక్షులుగా పిలవాలని ఆదేశించింది.

**21.** ఆ దృక్పథంలో, ఒడిశాలోని హోటల్లో చెప్పిన నలుగురు వ్యక్తుల ఉనికిని నిర్ధారించడానికి సీసీటీవీ ఫుటేజ్ సంబంధితంగా ఉంటుందని వాదించినప్పటికీ, దానిని పోలీసులు స్వాధీనం చేసుకోలేదు . పోలీసులు స్వాధీనం చేసుకున్న వాస్తవం ఏమిటంటే, దాని నుండి కూడా నిర్ధారించదలిచిన విషయం ఏమిటంటే, ఆ నలుగురు వ్యక్తులు అప్పీలుదారు నెం. 1 ను అపహరించారు.విచారణ సమయంలో అప్పీలుదారులు పేర్కొన్న ఐదుగురు వ్యక్తులు ఇప్పుడు ఎదురు పరీక్ష చేయడానికి అందుబాటులో ఉంటారు మరియు పెండింగ్ లో ఉన్న ప్రక్రియలో ఆ విషయంలో ఏదైనా ఇతర ఉత్తర్వులను కోరవచ్చు.అంతే కాకుండా, ఇతర అంశాలలో కూడా విచారణ పురోగతిలో ఉన్నందున, అప్పీలుదారు నంబర్ 1 సిఆర్‌పిసి సెక్షన్ 313 కింద వివరణ నమోదు చేయబడినప్పుడు తన కేసును ముందుకు తీసుకురావడానికి అర్హత కలిగి ఉంటాడు మరియు అవసరమైతే సాక్ష్యములు సమర్పించడానికి కూడా అర్హత కలిగి ఉంటాడు.అప్పీలుదారు నంబర్ 1 ఎఫ్ఐఆర్ No.232/2020 లో నమోదు చేసినట్లుగా నేరానికి పాల్పడినట్లు నిర్ధారించలేమని, దీని ఆధారంగా మునుపటి ఎఫ్ఐఆర్ No.255/2020 లో కూడా అతని పేరు చేర్చబడిందని అప్పీలుదారు వాదనకు కారణం స్పష్టంగా ఉంది.ఇవి న్యాయపరమైన కార్యకలాపాలలో సమర్థ న్యాయస్థానం ముందు విచారణలో సాక్ష్యము ద్వారా స్థాపించగల విషయాలు, ఇందులో ఈ విషయాలన్నీ ప్రస్తావించబడతాయి మరియు ఒక ముగింపుకు రాగలరు. ఆ విషయంలో, అప్పీలుదారులు ఏ సందర్భంలోనైనా వారు అసంతృప్తిగా ఉంటే వారికి అందుబాటులో ఉన్న చట్టబద్ధమగు మార్గంలో తదుపరి పరిష్కారాన్ని పొందవచ్చు, ఇంకా,అప్పీలుదారు-2 ఫిర్యాదు చేసినట్లు చెప్పబడినంత వరకు ప్రతివాది నెం. 6 దాఖలు చేసిన అఫిడవిట్ నుండి, వారు నిర్వహించిన దర్యాప్తు స్వభావం పేర్కొనబడింది.ఆ విషయంలో కూడా అప్పీలుదారు నెం. 2 చట్టానికి అనుగుణంగా న్యాయమగు పరిష్కారాన్ని కలిగి ఉంటారు.

**22.** అదనంగా, చెప్పబడిన న్యాయపరమైన చర్యల ప్రక్రియలో, అప్పీలుదారులు ప్రమేయం లేదని, ఒక కేసును అల్లి అప్పీలుదారు నెం. 1 పైన, కేసు పెట్టారని వాస్తవాన్ని బయటకు తీసుకురాగలితే, అప్పీలుదారులకు హానికరమైన ప్రాసిక్యూషన్, పరువు నష్టం , ప్రమేయం ఉన్న వ్యక్తులపై చర్య,

పరిహారం మరియు ఆ విషయంలో ఇతర సహాయము కోసం చర్య తీసుకోవడానికి చట్టపరమైన పరిష్కారం ఉంటుంది.అందువల్ల, లేవనెత్తిన సమస్య ఒక నిర్ణయానికి రావడానికి న్యాయ విచారణలో పరిగణించవలసిన సాక్ష్యము మాత్రమే అయినప్పుడు, ప్రస్తుత స్వభావం గల కేసులో, దర్యాప్తు నిర్వహించాలని సిబిఐకి ఆదేశించడం సమర్థనీయం అని మాకు నమ్మకం లేదు లేదా న్యాయ విచారణ అడ్డంకి లేకుండా పురోగమించిన ఈ సమయంలో అవసరం లేదు.అందువల్ల ఆ మేర, అప్పీలుదారుల అన్ని వాదనలు బహిర్గతంగా ఉన్నాయి. ఈ కారణంగానే, ఈ దశలో రద్దు చేయడం లేదా విడుదల చేయడం కూడా తలెత్తదు. విచారణ న్యాయస్థానం ముందు అభ్యర్థించడానికి అన్ని వాదనలు బహిరంగంగా ఉంచబడతాయి.

**23.** ముందు చెప్పిన అన్ని కారణాల వల్ల ఈ విజ్ఞప్తులలో ఆక్షేపిత ఆదేశాలలో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి కారణం కనిపించడం లేదు.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేకుండా అప్పీళ్లు తదనుగుణంగా కొట్టివేయబడ్డాయి.

**24.** ఏవైనా దరఖాస్తులు పెండింగ్లో ఉంటే, అవి పరిష్కరించబడినట్లు.

**...న్యాయమూర్తి (ఎ. ఎస్. బోపన్న)**

**...న్యాయమూర్తి (అహ్సనుద్దీన్ అమానుల్లాహ్)**

**న్యూ ఢిల్లీ;**

**ఫిబ్రవరి 28,2023**